


కారు టాంక్ బండ్ మీద వేగంగా పోతోంది. చల్లగాలి శరీరాన్ని హాయిగా తాకుతోంది.

చీకటి పడి చాలా సేపయింది. కాని— ఇంకా నగరం నిద్రపోవటం మొదలు పెట్ట లేదు. యాంత్రికమైన నగర జీవితంలో కేవలం నిద్ర తప్ప మరేవిధమైన 'రిక్రియేషన్'కి నోచుకోని సగటు మనుషులు; సూర్యోదయాన్ని, సూర్యాస్తమయాన్ని పగలు రాత్రి భేదం తెలియని గుహల్లాంటి ఆఫీసు కిటికీల్లోంచి, ఫ్యాక్టరీ (పొగచూరిన) పై అద్దాల్లోంచి మాత్రమే చూడగల అతి సామాన్యులు; రెక్కలమీద బ్రతికే కష్టజీవులు, నికృష్ట జీవులు మాత్రమే రోడ్ల మీద నుండి తప్పుకుని ఇళ్ళు పేరుతో తాము ఉండే కొంపల్లోకి చేరి నిద్ర ఉపక్రమించి నగరంలో రోడ్లు కేవలం కార్లు గల వాళ్ళకి రాత్రి పూట షికార్లు కొట్టగల వోపిక, స్తోమతు వున్నవాళ్ళకి వదిలేసిన వేళ— అది.

అప్పుడే ఉదయం అయింది కేవలం కార్పొరేషన్ లైట్లకి, బారుల్లోకి వెళ్ళే వాళ్ళకి మాత్రమే.

'ఒకటి, రెండు, మూడు......' ప్చ్! లెక్క తప్పింది. గర్వంగా నిలబడ్డ ఆ మెర్క్యురీ లైట్లని లెక్క పెట్టాలన్న నా ప్రయత్నం ఏనాడూ కొనసాగలేదు. ఎంత మెల్లగా పోనిమ్మన్నా, పోచయ్య కారు మేఘాలమీదే నడుపుతాడు.

ఎన్నాళ్ళనుండో అనుకుంటున్నాను— వో రోజు సాయంత్రం నడిచి ఈ టాంక్ బండ్ మీద లైట్లు లెక్కపెట్టాలని. అమ్మో! అంత దూరం నడవటమే!

ఎందుకొచ్చిన శ్రమ. అన్నయ్య నడిగితే సరి తెలుస్తుంది. ఇంటికి పెద్దవాడై పెంపుడు వెళ్ళొందుక్కూడా అర్హత లేక పోయిన వ్యక్తి వాడు! ఈ లైట్ల సంఖ్యే కాదు వీటి అన్నయ్యలైన (వాడిలాగానే పెంపుడు వెళ్ళలేక చిన్న రోడ్డుమీద ఏడాదికో నాలుగైదుసార్లు ఊపిరి పీల్చే) వాటి సంఖ్యా చెప్పగలడు. వీటి నిష్పత్తి ఎంతో తెలుసుకోవాలనే నా కుతూహలం.

కారు బారు ముందు ఆగింది. ఎప్పటి లాగా పార్కింగ్ స్పేస్‌లో ఆపేదు పోచయ్య.

'పోచయ్యా! పెద్దయ్యగారింటికి వెళ్ళి వాళ్ళని హాస్పటల్‌కి తీసుకెళ్ళు. ఒంటి గంటకో మాటు ఇక్కడికి రా. అంతవరకు

వాళ్ళ సంగతి చూడు.'

పోచయ్య కళ్ళు మెరిసేయి. ఈ రాత్రి అంతా మేలుకోవాల్సి వస్తుందని వాడు బాధపడటం లేదు. రోజూ బారు ముందు కార్లోపడి నిద్రపోవటం కన్నా వాడికి జాగారం ఎక్కువ సంతోషం ఇస్తున్నట్లుంది. ఫూల్! సెంటిమెంటల్ ఫూల్!!

నేను పెంపుడు వచ్చేవరకు, ఇంకా సరిగ్గా చెప్పాలంటే నన్ను పెంచుకున్న 'నాన్న' చచ్చేవరకు అన్నయ్య అంటే ఎవరో, వదిన అంటే ఎవరో తెలియని ఈ పోచయ్యకి ఈ నాలుగేళ్ళల్లో వాళ్ళంటే ఎందుకు అంత ప్రేమ పుట్టుకొచ్చిందో అన్నది నాకు జవాబు తెలియని ప్రశ్న. నా వాళ్ళని అభిమానిస్తున్నట్లు కనపడితే నేను పొంగిపోతానని నటన కాబోలు. రాస్కెల్స్, అంతా బ్రతక నేర్చిన వాళ్ళే!

వారు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు. స్కాండల్! కనీసం సభ్యత కోసమైనా 'అయ్యో నేను వెళ్ళిపోతే మధ్యలో మీరు 'అవుటు' అయితే తీసుకువెళ్ళటానికి ఎవరుంటారు' అన్నాడు కాదు.

నావాడన్న అభిమానం లేదు.

నా పిచ్చిగాని స్వంత అన్నయ్యకే లేని అభిమానం పోచయ్యకి ఎందుకుండాలి?

అన్నయ్యకి మటుకు అన్నయ్య ఎంత సహాయిగా మాట్లాడుతాడు!

'నీ డబ్బూ వద్దు ఏం వద్దు. ముందు నీ సంగతి చూసుకో!'

ఇవాళ మాత్రం! 'దానికి రాసిపెట్టి వుంటే బతుకుతుంది. లేదూ, నా కష్టార్జితంతో దానినోట్లో ఇంత మట్టి పోస్తాను.'

ఏమిటా మాటల అర్థం? నా డబ్బు అంత అంటరానిదా? పోతే, నా సంగతి ఏమిటి చూసుకోవాలి? ఇప్పుడు నాకేమయ్యిందని? త్రాగటం మించి నేనేం చెడిపోలేదే! నిజమే. త్రాగుతాను. అదీ హద్దులవరకే. త్రాగకపోతే నేనేం వ్రాయలేను. కథలు వ్రాయటం తప్పించి నేనింకేం చెయ్యలేను. అదే నా కాలక్షేపం వ్యాపకం. ఉద్యోగం చెయ్యాల్సిన కర్మ పట్టనివాడికి మరో హాబీ, వ్యాపకం వుండితీరాలి. నాకు రచనలు చెయ్యటం. అంతే!

రచయితగా నేను చాలా మందికి తెలుసు. వదినకి నేనంటే, నా రచనలంటే ఎంత అభిమానం! అయితేనేం, అన్నయ్య మాటల్నే ఆవిడ ఎప్పుడూ సమర్థిస్తుంది.

'మీ అన్నయ్య అన్నారని నువ్వు బాధపడటమే కాని, ఎందుకు అన్నారో ఒక్క మాటయినా ఆలోచించవేమిటయ్యా. నిన్ను పెంపుడిచ్చింది నీ డబ్బు మేం తినటానికా? నువ్విలా ఖర్చు పెట్టటానికా?'

'అది కాదొదినా? ఎంత ఖర్చు పెడితే మాత్రం తరిగిపోతుందా? మీరూ తీసుకోటానికి నిరాకరించే డబ్బు నేను తగలెయ్యటానిక్కూడా పనికిరాక పోతే ఇంకెందుకు చెప్పు?'

'ఎంత ఖర్చు పెడుతున్నావన్నది కాదయ్యా సమస్య. ఎట్లా ఖర్చు పెడుతున్నావన్నది. మా సంగతి, నీ సంగతే కాని యామిని సంగతి నువ్వెందుకు ఆలోచించవు?'

'బావుంది చెల్లెలుమీద ప్రేమ. యామినికి మాత్రం నేనెందుకు ఖర్చు పెట్టను. ఆవిడకేం లోటు చేసేనొదినా?'

వదిన తమాషాగా నవ్వుతుంది నేనా మాట అంటే.

'అవును. డబ్బు విషయంలో యామినికేం లోటు?'

'వళ్ళు మండుతుందొదినా అట్లాంటి వ్యంగ్యం వింటే. అంటే, ఇంకేదో విషయంలో ఉందనే కదా లోటు. ఏమిటా లోటు?'

'గోపీ! ఇది చాలా విచారకరమైన విషయమయ్యా. ఏమిటి లోటు? అని నన్ను అడుగుతున్నావు. ఏమని చెప్పను? ఇలాంటి విషయం నేను చెప్పాల్సి వస్తుందనుకోలేదు. రచయితవి, మనిషి మనస్తత్వాన్ని వివిధ కోణాల్లోంచి పరిశీలించగల నేర్పుకలవాడివి. యామిని కళ్ళల్లో మెరిసే భావం గమనించలేవూ? అది చేతనయితే ఈనాడు — ఏంలోటు చేసేనొదినా— అని నన్ను అడగవు.'

అప్పటినుండి చూస్తున్నాను యామినిని పరిశీలనగా. నేను వచ్చేటప్పుడు రోజూ యామిని కళ్ళల్లో భావం చదవటానికి ప్రయత్నిస్తూనే వున్నాను. నాకు కనపడే భావం ఒక్కటే. నన్నొదిలి బార్‌కి వెళ్ళక పోతే బ్రతకలేవా?

మొన్నొకరోజు అడిగింది.

'నేనూ రానా?'

ఆ కళ్ళల్లోకి చూసేను. చిత్రమైన భావం! నాకేం బోధపడలేదు.

నవ్వేను. 'అంత కోరికగా వుంటే రా! నీ కోరికలకి. అభిప్రాయాలకి నేనేనాడూ అడ్డు చెప్పను.'

'అబ్బే. ఊరికే అన్నాను వెళ్ళిరండి.'

'నాకు తెలుసు. నేను వద్దంటానేమోనని నీ భ్రమ. లేదూ, నువ్వుకూడా వస్తానంటే నేనూ మానేస్తానేమోనని.అంతేనా? పిచ్చి యామినీ, నన్నింకా అర్థంచేసుకోలేదూ?'

లోపలికి వెళ్ళబోతుంటే నాముందొక కారొచ్చి ఆగింది.

'మమ్మీ, పాపా. బై! బై!'

'బై, బై, గుడ్డీ!'

ఆ పాప ముచ్చటగా వుంది. తల్లిదండ్రులూ ముచ్చటగానే వున్నారు. ముచ్చటగా లేనిది ఒక్క విషయమే. అంత చక్కటి బిడ్డని ఇంట్లో ఆయాకి వదిలి వీళ్ళిద్దరూ అర్ధరాత్రి దాటేవరకు బార్‌లో భజన చేస్తారన్న నిజమే!

అతగాడిని చూస్తే వళ్ళు మండింది. అందమైన భార్య, ముద్దులు మూటకట్టే కూతురు — ఏం తక్కువని ఇట్లా తిరగటం?

పగలు శ్రమపడి ఇంటికొచ్చిన తర్వాత హాయిగా భోజనంచేసి ఏ పడక కుర్చీలోనో విశ్రాంతిగా వారి కూతురుతో — ఆడుకుంటూ, భార్యతో కబుర్లు చెప్పుకుంటూ కూర్చోటం— ఎంత చక్కటి సన్నివేశం! నిత్యనైమిత్తికాల మధ్య కొట్టుకులాడే ఈ నిస్సారమైన జీవితాల్లో, వివాహం మనిషికి ప్రసాదించే అందమైన ఆనందం అది. దానిని అనుభవించలేనివాడు కేవలం...చ్ఛా— జాలి పడటం తప్ప అతని దురదృష్టాన్ని మాటల్లో చెప్పలేం.

అవునూ, అతనికి బుద్ధి లేకపోతే పోయింది. స్త్రీ (తల్లి) అయివుండి ఈవిడకేమిటీ పాడుబుద్ధి? నాగరికత మనకి ప్రసాదించిన కొన్ని వికృతాల్లో — స్త్రీ తన రూపాన్ని సమాన హక్కులపేరిట అసహ్యం చేసుకుని, పురుషుడు తనని అన్యాయం చేస్తున్నాడన్న కసితో అతని జీవితాన్ని అనుకరించే ప్రయత్నంలో తన స్థానంనుండి పతనమై ప్రపంచాన్ని, భావితరాన్ని సక్రమమైన మార్గాల్లో నడిపించాల్సిన గురుతరమైన బాధ్యతను విస్మరించి వక్రమార్గాల్లో జీవి

**ఇకప్పుడు పై పెన్ను లేకుండా అక్కట్లున్నది**

రు. 25/—లు వాయిదా చెల్లింపుమీద



మీ జీవితరక్షణ అసలైన ఎయిర్ రైఫిల్ నిజంగా కాల్చుతుంది. దొంగలు, బందిపోటు దొంగలు, వన్యమృగములు, వీటో ధులబారినుండి మిమ్ము రక్షిస్తుంది. కుందేళ్ళు, పక్షులనుకాల్చి తాజామాంసముపొందండి.పూర్తి సైజుది, బరువైనది, చాలదూరం కాల్చగలది.

**FOREIGN AGENCIES (WAPT-25)**
**P. Box 1456, Delhi-6.**



# ఉబ్బసమునకు వనమూలిక

స్వర్గీయ శ్రీ శంభూనాథ్, రాజస్థాన్ నందు ప్రఖ్యాత రాజకీయ మరియు సాంఘిక ప్రముఖనాయకుడు. ప్రస్తుతము యీ వన మూలికను వీరి మనుమడైన శ్రీ కేశవ మోహన్‌లాల్ ఉబ్బస వ్యాధి నివారణకొరకై (బీదలకు) పంచిపెట్టుచున్నారు. మొట్ట మొదట యీ వనమూలికను శ్రీ శంభూనాథ వారికి ఒక సన్యాసిచే ఇవ్వబడెను. అదిమొదలు ఉచితముగా వీరు దీనిని 40 యేండ్లుపంచిపెట్టిరి. వీరి నిస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వంవారు వీరికి ఉపకారవేతనం ఇచ్చిరి. అటువైన వీరు ఈ నిస్వార్థ సేవను తన మనుమనికి అందజేసి సన్యాశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఈ మనుమడు ఈ కార్యముమ చేయుచున్నారు. వీరు ఈ సంద ర్భమున యీ ప్రజాసేవకుధనికులనుండిధన సహాయం కొంతకోరుచున్నారు. ఈవనమూలి కనుమూడుదఫాలుపుచ్చుకొన్నవెంటనే అనేక ఉబ్బస వ్యాధిగ్రస్తులు స్వస్థతచెందిరి. బాధి తులు ఈ ఓషధికై ఇంగ్లీషులో వ్రాయండి.

**SRI KESHAV MOHAN LAL**
**P. B. No. 11463,**
**Calcutta—6**

ప్రకటన కర్తలు:

బాబా శ్రీ శంభూనాద్ సేవా కేంద్రం, పశ్చిమబెంగాల్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ 1961 చట్టముప్రకారము రిజిస్టరైనది.

ఇది ఉబ్బస వ్యాధి బాధితుల కొరకై వ్యాధిగ్రస్తుల చందాలతో నడుపబడు చున్నది. ఇందులో డాక్టర్లు మరియు మెడికల్ ప్రాక్టీషనర్లు కూడా గలరు.


# క్వాలిటీ

తాన్ని తగలేసుకోవటం— వకటి!

అకస్మాత్తుగా గుండె ఒకమాటు లయ తప్పింది. నా జీవితంలో లోటు ఏమిటో కొట్టొచ్చినట్టు కనపడింది!

అందుకే యామిని ఆ వంటరితనం అనుభవిస్తున్నట్లుంటుంది. అందుకే, అన్నయ్య కూతురు నీరజ అంటే అంత అభిమానం. నీరజ హాస్పిటల్లో వున్న ఈ రెండురోజులనుండి యామిని అక్కడే నిద్రాహారాలు మానుకుని జాగరం చెయ్యటం వెంకటేశ్వరస్వామికి ముడుపు కట్టటం— ('ఈ అంచాలేమిటి యామినీ! నీ పిచ్చిగాని, దేవుడంటూ ఎవడూ లేడు. ఉంటే ఇన్ని అనర్థాలని ఎందుకు సృష్టిస్తాడు?' అన్న నామాటలువిని భయంగా నావైపు చూసి గబగబా లోపలికివెళ్ళి చెంపలు వేసుకుని ముడుపు 'బరువు' పెంచింది. పూర్ విమెన్! వాళ్ళని ఎవ్వరూ మూర్ఖత్వంలోంచి బయటకి తేలేరు!) వీటన్నింటి వెనుక మాతృత్వంపైన అమిత మైన ఆకాంక్ష, ఒక్కమాటుగా నాకు గోచరించేయి.

డామిట్! ఉన్నాడున్నాడని ఇంతమంది ప్రార్థించే ఆ దేవుడు యామిని మొర ఎందుకు ఆలకించలేదు? కొంపతీసి ఫామిలీ ప్లానింగ్ నినాదాలు అతగాడికూడా విన పడ్డాయా?!

'హే దేవుడూ! నీ అభిప్రాయం. అదే అయితే దాన్ని చంపేసుకో! లేకపోతే కొన్నాళ్ళకి ఫామిలీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ఎత్తేసి కొన్ని వేలమంది డాక్టర్లకి రిట్రెంచ్‌మెంట్ ఇచ్చి, ఇప్పుడున్న ఇంజనీర్లకి తోడుగా అఫెూరించమని పంపించాల్సి వస్తుంది. సో, డోన్ట్ డూయిట్!'

అర్థంలేని నా ఆలోచనలకి నాకే నవ్వు వచ్చింది.

రోజూ నేను కూర్చునే టేబుల్ ఖాళీగా వుంది. హాల్లో ఆ టేబుల్‌కి ఓ ప్రత్యేకత వుంది. విడిగా, వెలుతురు చాలా తక్కువగా పడేచోట వుంటుందది.

బేరర్ రాంచందర్ వచ్చి విష్‌చేసి నిల్చు న్నాడు. నేను తలవూపేను. అంతే.

ఈ నాలుగ్గోడల మధ్య నున్న ఈ ప్రపంచంలో ఓ తమాషా వుంది. ఇక్కడ బేరర్లు అతిముఖ్యమైన ప్రాణులు: పెద్ద పెద్దవాళ్ళకి (బయట సగటు మనిషి ఇంటర్వ్యూకోసం కొన్ని రోజులు తరబడి ప్రయత్నించినా ఇవ్వని వాళ్ళకి) బేరర్లు ఇక్కడోవిధమైన ఆత్మబంధువులు. వీళ్ళ చిరునవ్వులూ, మాటలూ వాళ్ళకి అతి ప్రత్యేకం. వాళ్ళ సామాజిక జీవితాల తెరల మాటున, వ్యక్తిగత జీవితాల్లోవున్న చీకటి ప్రదేశాలు, పల్లాలు — ఇవన్నీ ఈ బేరర్లకి సుస్పష్టం! అయినా వినయం నటన!!... అంతానటనే...నాగరికతచేతిలో కీలుబొమ్మలు ఈ వాతావరణంలో మనుషులు.

రాంచందర్‌కి నా అలవాటు తెలుసు. క్షణంలో సామాగ్రి తెచ్చిపెట్టేడు. గ్లాసు లోకిపోసి వినయంగా నించున్నాడు.

వెళ్ళమన్నట్లు సౌంజ్ఞచేసి గ్లాసు చేతి లోకి తీసుకుని ఓ గుటక వేసేను.

అంతదాకా మనసును ఆవరించిన సమస్య లన్నీ ఒక్కమాటుగా మాయమైపోయి నట్లనిపించింది. కొత్త వుత్సాహం అణువణువునా ప్రవహించింది.

బయట నేను చూసిన దంపతులు వచ్చి నా ప్రక్కనున్న కుర్చీలో కూర్చున్నారు. ఆ కుర్చీల్లో రోజూ ఎవరెవరో కూర్చుం టారు. ఒక్కొక్కప్పుడు ఖాళీగానే వుం టాయి. ఎవరెవరు ఏ రోజు కూర్చున్నారో నేనెప్పుడూ గమనించలేదు.

ఈ దంపతుల్ని అక్కడ చాలా మాట్లు చూసేను కాని ఎప్పుడూ పరీక్షగా గమ నించలేదు. చూడగా వాళ్ళు నాలగా నిత్యం వచ్చే ఖయ్యాం వంశీకుల్లాగానే వున్నారు. అయితే వాళ్ళిద్దరూ వచ్చి నా పక్క కుర్చీల్లో కూర్చోవటం అదే ప్రథమం. అప్పుడే నాకో చక్కని అవకాశం చిక్కింది—మనిషి లోపలి మనసు 'క్వాలిటీ' ఏమిటో తెలుసు కోవటానికి. అదే ఇప్పుడు నేను చెప్ప బోయేది.

రాంచందర్ వచ్చేడు. మౌనంగా, విన యంగా నిల్చున్నాడు. అతగాడు—పేరేమిటో గాని ఆవిడ 'డియర్' అనే పిల్చింది — కనుక — డియర్ మౌనంగా తలూపేడు. సో, పాతపక్కులేనన్నమాట అనిపించింది మరింతగా. కాని గట్టిగా నిర్ణయించు కున్నది ఆవిడ — పేరేమిటోగాని ఆయన 'డార్లింగ్' అనే పిల్చేడు—కనుక—డార్లింగ్ —అలవాటుగా నైపుణ్యంతో గ్లాసుల్లోకి

పోసి సోడా కలపటం చూసిన తర్వాతే!

అప్పటిదాకా మ్యూజిక్‌తో చంపుతున్న మేనేజిమెంట్ అలవాటైన ఎనౌన్స్‌మెంట్ చేసింది.

'మోనా' పేరు వినపడగానే జనాల్లో కలకలం హోరులాగా రేగింది.

అన్ని కళ్లూ వేదికమీదకి దృష్టి సారించేయి. అక్కడొక 'స్పాట్‌లైట్' మూలగా ప్రసరింపబడుతోంది. మ్యూజిక్ కొంచెం కొంచెంగా ప్రారంభమై తారస్థాయికి చేరి అకస్మాత్తుగా ఆగిపోయింది. లైట్ వేదిక మధ్యగా పడింది.

అక్కడవుంది మెరుపు, వసంతం, అన్ని జతలకళ్ల యజమానుల వూపిరి, దివి నుండి భువికిదిగిన అప్సర—మోనా!

(గమనిక: ఇది నా అభిప్రాయంకాదు. అక్కడికి నిత్యం వచ్చే యాత్రికుల అభిప్రాయాల్లో సగటు భక్తిభావం.)

నాలుగైదు నెలలనుండి ఈ మోనాని చూస్తూనే వున్నాను. అంతకుముందో పోనా, రేంపికో పోనా — ఎవరైనా వీళ్లందర్లోనూ అందం వుందంటే ఛస్తే వొప్పుకోను. అందమేకాదు అందమైన అవయవ సౌష్టవం (వీళ్ళు ప్రదర్శించేది అదేకనుక) కూడా లేదని చెపుతాను.

# క్యాలిటీ

వీళు చేసే ఈ నాట్యం పేరేమిటో, దానిని లాక్షణికులు ఏవిధంగా చెప్పేరో నాకు తెలియదు. కాని ఇదే కనుక 'కేబరే' అయితే దీన్ని వీళ్లకన్నా—మొన్నామధ్య ఒకానొక జిల్లా ముఖ్యపట్నానికి వెళ్ళినప్పుడు అక్కడ కలెక్టర్‌గారితో ఓ ఎమ్యూజిమెంట్ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొన్నప్పుడు చూసిన 'రికార్డింగ్ డాన్స్' చేసిన సత్యవతి, బాలామణి — ఎన్నోరెట్లు ఎఫెక్టివ్‌గాచేసి ప్రజలను తమ అంగాంగ ప్రదర్శనలో రంజింపచెయ్యగలరని ఘంటాపథంగా చెప్పగలను.

కాకపోతే వాళ్లు రాజమండ్రి, అనకాపల్లి నుండి వచ్చినవాళ్ళు ఈ మోనా (లేక పోనా...) వాళ్లు బొంబాయి (లేక ఢిల్లీ లేక కలకత్తా...) నుండి వచ్చిన వాళ్లు (ట!). మనం నమ్మమేమో అన్న నమ్మకం కొద్దీ వీళ్ళు కేవలం హిందీ పాటల కేబరేనే చేస్తారు. లేకపోతే 'కేబరే తత్వం' తెలుగు భాషలో లేదన్న గాఢమైన అభిప్రాయం వీళ్ళకి వుండివుండాలి!

'రారా నా ప్రియా!

అప్పుడే రాత్రి పన్నెండు గంటలు కొట్టేరు. జంటలన్నీ గూళ్లు చేరిపోతున్నాయి. చంద్రుడుకూడా ఒంటరితనం భరించలేక తారని వెతుక్కుంటూ వెళ్ళిపోతున్నాడు.

ఇంకా నువ్వు రావెందుకని?

ఈ వెన్నెల నా శరీరంలో ముళ్ళు గుచ్చుతున్నది. త్వరగా వచ్చి, ప్రియా, నీకౌగిలిలోకి నన్నుతీసుకుని ఈ వెన్నెల బాధి నుండి నన్ను తప్పించు. నీ స్పర్శకోసం తపిస్తున్న నాకీదుస్తుల స్పర్శ భరింపలేనిదిగా వుంది.

ప్రియా, వెంటనే వచ్చెయ్యి!'

ఇది ఆ పాట భావం. ఆ పాట సంగతి ఎట్లా ఉన్నా నా ప్రక్కనున్న జంట నన్ను బాగా ఆకర్షించింది. ఆవిడ (డార్లింగ్) అలంకరణ కొంచెం అటూ ఇటూగా మోనాతో పోటీ పడుతున్నట్లుగా ఉంది.

సారీ, మోనా అలంకరణ గురించి చెప్పనే లేదు కదూ? ఏమని చెప్పను? నేను చెప్పటం మొదలుపెట్టి పూర్తి చేసేలోపల మోనా పుట్టినప్పటి దుస్తుల్లో వుంటుంది కనుక ఆ ప్రయత్నం నేను చెయ్యను.

వాళ్లు మరింకేమి పట్టనట్లు కబుర్లు చెప్పుకుంటున్నారు — ఇంగ్లీషులో.

'డార్లింగ్! మరి కొంచెం పొయి.'

'ఓ డియర్! నా భాగం కూడా నువ్వే తాగేస్తున్నావు. మరి నాకు?'

ఈ మాటలని డార్లింగ్ ముసి ముసిగా నవ్వింది. ఆ మాటల్లో నవ్వాల్సింది ఏమిటో నాకు బోధ పడలేదు.

'డార్లింగ్, నువ్వు ఎంత అందంగా ఉన్నావో తెలుసా? ఈ క్షణాన ఆ మోనాని పక్కకు నెట్టేసి, ఆ స్థానంలో నిన్నుంచాలనిపిస్తోంది.' అన్నాడు డియర్ మత్తుగా ఆమెవైపు చూస్తూ. ఆ మత్తు ఆమె అందం మూలంగా కలిగిందే ననను.

'యూ నాటీ!'

(క్షమించాలి. ఈ మాటల్ని తెలుగులోకి మిగతా వాటిలా అనువదిస్తే అందం పోతుందని కాదు గాని సరైన మాదుక పదాలు దొరకలేదు)

మొగుడూ పెళ్ళాల 'స్వీట్ నథింగ్స్' కి వాళ్ళింత మంచి చోటు ఎన్నుకున్నందుకు నాకు ఆనందం కలిగింది.

'గుడ్ నైట్'ని పగలుకూడా వీళ్ళ పెంపకంలో ఉంచుకుండా ఏ బోర్డింగ్ స్కూల్లోనో



చేర్పిస్తే, ఆ పిల్ల భవిష్యత్తుకు మంచి దనిపించింది.

నాకే కనుక గుడ్డీ లాంటి కూతు రుంటే?...

ఆలోచనల్లో పడి పొరపాటున డార్లింగ్ కాలు తొక్కేను.

'అబ్బా!'

'ఏమైంది?' డియర్ ఆతృతగా ప్రశ్నించేడు.

అప్పుడు కాని తెలియలేదు వాళ్ళు స్వచ్ఛమైన తెలుగువాళ్ళని.

'క్షమించండి, పొరపాటు జరిగింది.'

నా క్షమాపణ విని యిద్దరూ 'ఫరవాలేద'ని ఇంగ్లీషులో నొచ్చుకున్నారు.

ఇంతలో 'ఓహ్' అన్న శబ్దం అనేకమైన గొంతుల్లోంచి వెలువడి ఏకమై ప్రతిధ్వనించింది.

అటు చూసేను.

మోనా వేదిక దిగి నలుగుర్లోకి వచ్చేసింది. అంత మాత్రంచేత అందరూ 'ఓహ్' అనలేదు.

'ఓహ్' అన్న శబ్దానికి శబ్దరత్నాకరంలో అర్థం ఏమిచ్చేడో నాకు తెలియదు గాని, ఇక్కడ మోనా ఏ కుర్చీ చేతిమీదో కూర్చుని అందులోవి శాల్తీమీదకి వాలినప్పుడో, అర వైల్లో ఉన్న ఏ 'యువకుడి' తలమీద మురారంగా మొట్టినప్పుడో, మరో వృద్ధ బాలుడి చెంప మీద ముద్దు పెట్టుకున్నప్పుడో మిగతా అనూయాపరుల నుండి అనంకల్పితంగా వెలువడే నిస్పృహకి శబ్దరూపం అని నా అర్థం.

'రారా నా ప్రియా!'

మోనా వో వ్యక్తి దగ్గరికి వెళ్ళి చెయ్యి అందించింది. అతను ఆత్రంగా చెయ్యి అందుకుని లేచేడు. ముందుకో అడుగు వెయ్యగానే మోనా అలవోకగా మెలి తిరిగి చెయ్యి విడిపించుకుని మరోతని దగ్గరకు వెళ్ళింది. ఇతను 'ఉస్సు' రంటూ కుర్చీలో కూలబడి పోయాడు. (అన్నట్లు మళ్లీ ఓ ఓహ్!')

'...త్వరగా వచ్చి నీ కౌగిటిలోకి తీసుకుని...'

కుర్చీ వెనకగా వెళ్లి అతనిమీద చేతులు వేసి కౌగలించుకున్నట్లు అభినయించింది. (ఓహ్!!)

అతను ఆమె వైపు చూసేడు. అతని కళ్ళు ఎర్రగా మండిపోతున్నాయి. కేవలం అతను త్రాగిన పానీయం మూలంగానే అని





ఉత్సాహవంతులుకండి... లాలిత్యం పొందండి...
రోజంతా శోభ చేకూర్చుకోండి!

మీకు రోజంతా శోభ చేకూర్చుటలో సహాయపడే చార్మిస్ టాల్క్-తో, చల్లగా సేదదేరి ఉండండి. చార్మిస్ యొక్క ఆనందప్రదమైన పరిమళం మిమ్మల్ని సేదదేర్చుటలో ఇంద్ర జాలములా పని చేస్తుంది... మిమ్మల్ని ఉత్సాహవంతుల్ని చేస్తుంది. శోభాయమానమైన లావణ్యం మీకు చేకూర్చుతుంది.




చార్మిస్
టాల్కమ్ పౌడరు
ఆనందప్రదమైన
వాసన కలిగి యున్నది

HTP.G.17 Tb

సుకోను. మనిషిలోని మనసు ఆ కళ్ళల్లో ప్రతిబింబించింది. సభ్యత మరచిన కోరిక, వాంఛ ఆ రెండు కళ్ళల్లో నృత్యం చేసేయి.

'కమాన్ స్వీట్!'

అతనామెను తన చేతుల్లోకి తీసుకునే టందుకు ప్రయత్నించేడు.

మోనా మాట్లాడ లేదు. వద్దన్నట్టు గోముగా చూసి తల తిప్పింది.

ఇట్లాంటి వాళ్ళని కొన్ని వందల మందిని చూసి వుంటుంది ఆమె. మగవాడి లోని కోర్కెలు, బలహీనతలు—వీటి గురించి మగవాడికన్నా ఎక్కువ తెలిసి వుంటుంది మోనాకి. కనుకనే అతని చేతుల్లోంచి తప్పుకోగలిగింది.

అప్పుడు మొదలైంది అసలు కథ!

'...ఈ దుస్తుల స్పర్శ భరించలేనిదిగా ఉంది!'

మోనా ఒక్కొక్కటే తీసేస్తోంది వంటి మీద నుంచి.

చుట్టూ చూసేను. అందరి కళ్ళల్లో ఒకటే కోరిక! అందరి ముఖాల్లో ఒక్కటే భావం!!

మనిషి ప్రశాంతంగా జీవించటానికి కావలసిన నైతిక సూత్రాలని వీళ్ళంతా గుమ్మం బైటే వదిలిపెట్టి వచ్చేరని తెలుసుకున్నాను.

వ్యక్తిలోని 'హైడ్' ఎట్లా బయటికి

## క్యాబరే

వచ్చి విహారం చేస్తాడో అర్థం అవుతుంది అక్కడ. ఈ 'హైడ్'ల లోనే నా కథలకి పాత్రలు దొరుకుతారు.

ఇదంతా నేను రోజూ చూస్తున్నదే. ఈ నైచ్యం నా చుట్టూ రోజూ నర్తిస్తున్నదే.

కనుక నా సంగతికేం గాని, మొగుడితో పాటు వచ్చి నిరభ్యంతరంగా తాగేస్తున్న డార్లింగ్ మోనా కేబరేని ఎంతగా ఆస్వాదించగల దన్నది ప్రశ్న!

డార్లింగ్ వైపు చూసేను.

ముఖంలో ఎటువంటి భావం లేదు. అటే చూస్తోంది.

పక్కన మొగుడు కుర్చీలో రెండు అంగుళాలు పైకి లేచి కూర్చున్నాడన్న నైనం ఆ పిల్లకి తెలియదా?

తెలియదనుకోవటం అమాయకత్వం. తెలిసే వుంటుంది. ఆమె చెయ్యి అతని చేతిలో నలుగుతోంది.

నా దేశంలో నీతి నశించిందని, మనిషి పతనమైపోయాడని నేను బాధపడను.

ఏ దేశంలోనూ ఈ పతనాన్ని హర్షించను. నేను బూజుపట్టిన భావాలు కలిగిన వాడినైతే అవ్వొచ్చు. పాత మనిషినని ఒప్పుకుంటాను. అంతే కాని నాగరికతపేర మనిషి— సుఖజీవనానికి కావలసిన కనీసమైన నీతిని వదులుకుని — పతనమైపోవటం నేను భరించలేను. పురుషుడి శృంగార భావాలకి కేంద్రం ఒక ఆడది మాత్రమే అయివుండాలని నా మతం. (ఆడదానికే అక్కరలేదు. దానిని మొగుడు 'విశాల హృదయం'తో అర్థం చేసుకునే సరికొత్త (మనుషులతో) ప్రపంచం రావాలనే సిద్ధాంతాలని (బోధించే మనుషుల్ని) నేను అసహ్యించుకుంటాను.

మోనా గుడ్డలు ఒక్కొక్కటే పోతున్నాయి. కొందరు వాటిని పదిలంగా, ప్రాణప్రదంగా పిచ్చి తమకంతో వాటిని ముద్దు పెట్టుకుంటున్నారు.

ఈ పతితులమధ్య, వీళ్ళ వాంఛలకి ఆలంబనగా దారుణమైన వాతావరణంలో (నగ్న)నృత్యం చేస్తున్న మోనా— స్త్రీ—ముఖంలో నవ్వు చెరగలేదు.

అది నవ్వుకాదు!

భయంకరమైన యాతనతో మృత్యువుతో సల్పిన తీవ్రపోరాటంలో ఓడిపోయిన మనిషికి శవరూపంలో పెదవిమీద కలిగిన వికృతమైన వంకర అది!

మోనా తన శరీరంమీది దుస్తులు తీస్తున్నట్లు అనిపించలేదు నాకు. మన చుట్టూ వున్న సమాజంలో చూడటానికి ఇష్టపడని కొన్ని నిజాలచుట్టూ మనం కట్టిన తెరలు తొలగిస్తున్నట్లనిపించింది. ఆ తెరల మాటున మనం దాచుకున్న హేయమైన బీదరికం, ఆకలి, అర్తి... ఇవన్నీ వికృతమైన తమ రూపాల్లో ప్రత్యక్షం అయినాయి.

కాకపోతే మోనా ఎందుకు చేస్తుంది నృత్యం?—అదీ రాంచందర్ ఎదురుగా!

అతనామె భర్త అని నిన్ననే నాకు తెలిసింది.

భర్తముందే నలుగురిలో ఓ స్త్రీ నగ్న నృత్యం! భర్త పక్కన కూర్చుని మరో స్త్రీ దానిని ఆనందించటం!!

మనం మాత్రం మిగతా దేశాలతో సమానంగా ప్రగతి సాధించలేదని ఎవరనగలరిప్పుడు?

నాకు మోనామీద, రాంచందర్ మీద కోపం రాలేదు. జాలి కలిగింది.

వాళ్ళిద్దరూ ఆకలికి, పేదరికానికి బానిసలు.

సమాజం ఏర్పరిచిన తెరల వెనకనున్న


శ్రీమతే రామానుజాయనమః

**కావలెను — కావలెను — కావలెను**

శ్రీ లక్ష్మీనారాయణ [illegible] 23—6—72 తేది నుండి 10—7—72 తేదివరకు జరుగును. ఇది [illegible] జరుగు అపూర్వ పరమ సాత్విక యజ్ఞము. దీని గురించి ప్రతి [illegible], ప్రతి [illegible] పేటయందును ప్రతిగ్రామమునందును, భక్తి శ్రద్ధలతో [illegible] ప్రచారము చేయుటకు ప్రచారకులు చాలా మంది కావలెను. వారికి [illegible] సమర్పించబడును, [illegible] ఈయబడును. [illegible]

మున్నగును—

శ్రీ లక్ష్మీనారాయణ [illegible] } [illegible]

'మరోజాతి' చేతుల్లో ఆడే పేద 'కీలు బొమ్మలు.'

నేను కోపగించుకోవలసినది వృద్ధులైనా సంఘంలో లబ్ధప్రతిష్ఠులైనా ఈ నాలు గ్గోడల మధ్య తమ బలహీనతలని, కామాన్ని, వాంఛల్ని ప్రదర్శించుకోవడానికి సిగ్గుపడకపోగా, తమ 'గొప్పతనం'తో 'మోనా'లని సృష్టించే ఈ 'మరోజాతి' మీద.

'ఓహ్ !...ఓహ్...ఓహ్...'

ఈ మాటు ఈ మాటకి అర్థం వేరు.

వేదిక మీద వెలుతురు అతి తక్కువ అయింది. మోనా శరీరం మీద ఒంటి పొర మిగిలింది.

తర్వాత జరిగేది నాకు తెలుసు. మొత్తం లైట్లన్నీ ఒక్కమాటు ఆరిపోతాయి. ప్రజల కోరికపై అది చివరి ప్రదర్శన !

మోనాని చూడాలనిపించలేదు.

డార్లింగ్ వైపు చూసేను. (డియర్ దాసాపు కుర్చీలోంచి లేచి నిల్చున్నాడు)

ఒన్, టూ...

'ఓహ్ ! !' కట్టు తెగిన ఆవేశం వెల్లువలా ఉరికింది. హాలు ప్రతిధ్వనించింది.

లైట్లు ఆరిపోయాయి.

ఆ క్షణంలో డార్లింగ్ కళ్ళలో వో చిత్రమైన భావం మెరిసింది. (అప్పుడు ఆమెకూడా నాలాగా మోనా వైపు చూడక డియర్ వైపు చూస్తోంది.)

వెంటనే లైట్లు వెలిగేయి.

మోనా అంతర్ధానమైపోయింది. వాతావరణంలో అంతదాకా ఉన్న 'టెన్షన్' పోయింది. మనుషుల్లో ఉత్సాహం చోట్లో నిస్పృహా చోటు చేసుకుంది. రాక్షసమైన ఆనందం అనుభవించిన 'హైడ్'లు మళ్ళీ 'జకిల్' రూపాల్లోకి మారిపోయే ప్రయత్నం ఆరంభించేరు.

డార్లింగ్ కళ్ళల్లో మెరిసిన ఆ భావానికి అర్థం ఏమిటి?

నాలో చాలా ఆలోచనలు కలిగేయి. కాని ఏదీ ఆ భావానికి సరిపోయినట్లు భావించలేకపోయాను.

'నేను పక్కనున్నాక నీకు మరో జడది కావలసి వచ్చిందా ?'

'ఉహూ, అది కాదు.'

'పుల్ల కూర రుచి ఎందుకు?'

ఇదీ కాదు.

'మగవాళ్ళకున్న ఈ బలహీనత చూస్తే అసహ్యం వేస్తోంది డియర్.'

ష్ప్.

ఆ చూపులో (ఈ మూడింటిలో ఉన్న) అసహ్యం కంటె మరో ఉదాత్తమైన భావం కేవలం స్త్రీలోనే ఉండే ఔన్నత్యం కనబడింది.

మనసులో ఎక్కడో అది తోస్తోంది. కాని దాని సరైన స్వరూపం సమగ్రంగా గోచరించటం లేదు.

# శాసనసభ్యుల హక్కులు ఏమిటి?

ఇటీవలే రాజధానిలో ఒక విశేషమయిన సంఘటన జరిగిందని సూచించే వార్తలు వెలువడ్డాయి. ఒక పార్లమెంటు సభ్యుడుగారు ఒక ఆసుపత్రికి వెళ్లారుట; అక్కడ ఆయన ఒక గదిలోకి తమ బంధువుని చూడటానికి వెడతానంటే వీలులేదని సిబ్బంది వారు నిషేధించారుట. దీనిమీద కొంత వాగ్వివాదం జరిగిందట. 'తాము పార్లమెంటు సభ్యులు కాబట్టి తమని ఆపటానికి వీలులే'దని ఆ పా. స. అన్నట్లు ఒక వార్త.

ఏమయితేనేమి ఇది పార్లమెంటు దాకా వెళ్ళింది. దీనిమీద 'ఎడ్జర్న్‌మెంట్ మోషన్' కావాలన్నారు కొందరు.

ఇంతలో ఆసుపత్రిలో జరిగిన సంఘటనమీద విచారణ జరిపించాలని పెద్దలు నిర్ణయించినట్లు మరొక వార్త వెలువడింది.

ఈ సంఘటన గురించి రాస్తూ 'ఆర్గనయిజర్' పత్రికలో కొందరు పార్లమెంటు సభ్యులు ఆసుపత్రి అధికారులని వివిధంగా 'డబాయి'స్తారో ఒక విలేఖరి రాశాడు. ఉదాహరణకి: 'పెతిడీన్' అనే మందు చాలా బలవంతమయిన మత్తు మందు. ఇది చెడు అలవాటు అయ్యేదికూడా. ఇది కొనాలంటే ప్రత్యేకమయిన ప్రిస్క్రిప్షన్లు కావాలి. ఎన్నో జాగ్రత్తలు అవసరం. అటువంటి పెతిడీన్‌కి చీటీరాసి ఇవ్వమని ఒక పా. స. గారు ఒక డాక్టరుని కోరారుట. ఆయన ఎందుకని అడిగితే, 'ఏకదంతా అనవసరం చీటీ రాయ'మనే ధోరణిలో మాట్లాడారుట పా. స. గారు...

ఆమధ్య ఒక శాసనసభ్యునిపట్ల ఒక అధికారి సరయిన గౌరవం చూపలేదని హడావుడి జరిగింది...




శ్రీ శైలాని

ఒక సుప్రసిద్ధ విద్యావేత్త ఎప్పుడో ఒకసారి 'ఈ రకం పెత్తనం...' అని శాసనసభ్యులని ఉద్దేశించి — అంటే విద్యకి సంబంధించిన విషయాలలో పెత్తనం — అన్నప్పుడు ఆయన వాడిన భాష తగిన మర్యాద సూచించటం లేదని కూడా కొందరు విమర్శించారు.

పార్లమెంటుకి చెందవలసిన గౌరవ మర్యాదలని గురించి కొందరు సభ్యులు అప్రమత్తంగానే తగినశ్రద్ధ తీసుకుంటూనే ఉంటారు.

అయితే, ఈ విషయములు సామాన్య జనానికీ, వివిధ ప్రభుత్వోద్యోగులకీ ఉపయోగకరంగా ఉండే సూచనలు లేక నిబంధనలు ప్రభుత్వంవారు వెలువరిస్తే మంచిదని కొందరి నమ్మకం. అప్పుడు పా. స. ల హక్కులు ఏమిటో స్పష్టంగా తెలుసుకుని తగిన మెళకువతో ప్రవర్తించటం అంత కష్టమయిన పని కాక పోవచ్చు.

— ఒక విలేఖరి.



విండ్సర్ ప్రభువు, ఆయన పతిమణి.

# ప్రేమించిన పడతి కోసం రాజ్యాన్ని వదులుకున్న రాజు

బ్రిటిష్ సామ్రాజ్యంకన్నా గొప్పది చరిత్రలో లేదు. అలాంటి దానిని ప్రేమించిన ఒక అమ్మాయి కోసం వదులుకోడం అన్నది చెప్పుకోదగిన విషయం.

ఎనిమిదవ ఎడ్వర్డ్‌గా పది నెలలు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పరిపాలించిన డ్యూక్ ఆఫ్ విండ్సర్ ఇటీవల తను 77 వ ఏట పారిస్‌లోని తమ నివాసంలో మరణించారు.

మిసెస్ సింప్సన్ విడాకులిచ్చిన వనిత కాబట్టి ఆమెని ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకున్నందు కాయనని సింహాసనం దిగిపొమ్మనడం ఈ ఆధునిక కాలంలో వింతగానే వుంటుంది. పూర్వకాలంలో రాజులు తమ యిష్టం వచ్చినవారిని పెళ్లాడేవారు. అలాంటిది ఈ ఆధునిక కాలంలో, అందులోనూ బ్రిటన్‌లాంటి ఆధునిక దేశంలో జరగటం అన్నది వింతైన విషయం.

రాజ్యాన్ని వదిలి వెళ్తూ ఆయన చేసిన రేడియో ప్రసంగం మరువరానిది. 'నేను ప్రేమించిన స్త్రీ సహాయ సహకారాలు లేకుండా రాజుగా నాకు ఉన్న ఉత్కృష్టమైన బాధ్యతలని నిర్వహించడం అసంభవం' అన్నారాయన ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ.

అమెరికా, బ్రిటన్‌లకన్నా ప్రజా స్వామ్యాన్ని పెంపొందించే దేశాలు లేవు. బ్రిటన్‌లో రాజు / రాణి ఉన్నారు. అమెరికాలో రాజులన్నా, రాణులన్నా పరమ గౌరవం, ఆసక్తి కూడా ఉంది. అలాంటిది బ్రిటన్‌లో, విడాకులు పుచ్చుకున్న ఒక అమ్మాయికి కాబోయే భర్తని సింహాసనం మీదనించి దించెయ్యడం ఈ ఆధునిక కాలానికి నప్పుతుందా?

అమెరికాలో కెన్నెడీ కుటుంబం పట్ల ప్రదర్శించే అభిమానం రాజరికం మీద అమెరికన్లకి ఉండే మోజువల్లనే అని కొందరంటూ ఉంటారు. ప్రముఖ పత్రికా రచయిత మాల్కమ్ మగ్గిడ్జ అమెరికా ప్రతి నాలుగైదేళ్లకి ఒక రాజుగారిని ఎన్నుకోవాలని సూచించారు.

మరి భారతదేశానికి కూడా ఈ పద్ధతి పెడితే బావుంటుందా? (ఎందుకు బావుండదూ?!)

— శర్మ.

## క్వాలిటీ

ఏమిటది? ఎక్కడ పరిచయం నాకు ఆ భావం?

ఇంతలో రాంచందర్ వచ్చి మెల్లగా చెప్పేడు;

'సార్! మీ డ్రైవర్ మిమ్మల్ని కోరుతున్నారు'

బిల్లుకి డబ్బులు టేబుల్ మీద పెట్టి బయటకు వచ్చేను.

మసగగా కనపడుతున్న ప్రపంచంలో లీలగా పోచయ్య ముఖం కనపడింది. ఆ ముఖంలో నవ్వు లేదు. విషాదం లేదు. అసహ్యం (నామీదో-వాళ్ళు నమ్మే దేవుడి మీదో నాకు తెలియదు) ప్రస్ఫుటంగా కనపడింది. అయినా గొంతులో ఏమీ ధ్వనించ లేదు. నిర్లిప్తంగా చెప్పేడు.

'అమ్మాయిగారు పోయారు. యామిని అమ్మగారు స్పృహ లేకుండా పడిపోయారు.'

నీరజా!

యామిని ... అయ్యో యామిని!

నాకు కళ్ళు తిరుగుతున్నట్లనిపించింది.

యామిని — నేను.

డార్లింగ్ — డియర్.

మోనా నృత్యం ... డార్లింగ్ కళ్ళు ... ఆ శోభావం...

యామిని...నేనూ రానా? ... ఆ కళ్లో భావం...

డార్లింగ్...యామిని !

డార్లింగ్ కళ్ళల్లో ఆ పూట నేను వెతుకున్నా తోచని జవాబు తెలిసింది.

'నేనూ రానా?'

అంతే.

డార్లింగ్ మూగగా అన్నదిదే.

'డియర్! నాకు తెలుసు. నేను నీతో వచ్చి ఈ కాస్త 'విషం' గొంతులో పోసుకునే నాగరికత నీచేత తక్కువ తాగించేందుకు నటిస్తూ వుండకపోతే నువ్వు ఏమైపోతావో నాకు తెలుసు.

నిన్ను నేను కాపాడుకునేందుకు మోనా డాన్స్‌ని. విషాన్నేకాదు—నా ఎదుటే మరో స్త్రీనికోరే నీ వాంఛని మాసి భరించగలను.

నిన్ను పోగొట్టుకోలేను. అందుకే నీవెంట నీడలా వుంటాను.

నువ్వు నాకు కావాలి. నానుంచి జారిపోకు.

నా భర్తవే కాదు—నా బిడ్డవూ నువ్వే!'